నమస్తే తెలంగాణ
Telangana Today
నిపుణ
నమస్తే తెలంగాణ
హైదరాబాద్, మంగళవారం 1 ఏప్రిల్ 2025
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna


# స్థానికత సమస్యలు.. పార్లమెంటు సవరణలు

## రాజ్యాంగ ఆధారాలు

**రాజ్యాంగం- గ్రహించిన అంశాలు**

- భారత ప్రభుత్వ చట్టం- 1935: రాష్ట్రపతి పాలన, సమాఖ్య పద్ధతి, ఫెడరల్ కోర్ట్, ఫెడరల్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, గవర్నర్ పదవి, అత్యవసర అధికారాలు
- **బ్రిటిష్ రాజ్యాంగం (ఇంగ్లండ్):** సమన్యాయ పాలన, కేబినెట్ తరహా పార్లమెంటరీ వ్యవస్థ, స్పీకర్ పదవి బిల్లును ఆమోద విధానం, రిట్స్ శాసనసభ్యుల స్వాధికారాలు, కాగ్, ఏక పౌర సత్వం, మంత్రి మండలి, ప్రధాన మంత్రి పదవి
- **ఐర్ రాజ్యాంగం ( ఐర్లాండ్):** ఆదేశ సూత్రాలు, రాష్ట్రపతి ఎన్నిక పద్ధతి, రాజ్యసభ సభ్యుల నామినేటెడ్ విధానం
- **ఫ్రాన్స్ రాజ్యాంగం:** గణతంత్ర విధానం, పీఠిక సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ
- **జర్మనీ:** అత్యవసర పరిస్థితి, అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను రద్దు చేసే అధికారం
- **జపాన్ రాజ్యాంగం:** చట్టం నిర్ధారించిన పద్ధతి
- **ఆస్ట్రేలియా రాజ్యాంగం:** ఉమ్మడి జాబితా, పార్ల మెంట్ సంయుక్త సమావేశం, పీఠికలో వాడిన భాష, వాణిజ్యం & అంతర్ వాణిజ్యం ఉభయ సభల సంయుక్త సమావేశం
- **దక్షిణాఫ్రికా రాజ్యాంగం:** రాజ్యసభ సభ్యుల ఎన్నిక పద్ధతి, రాజ్యాంగ సవరణ విధానం
- **రష్యా రాజ్యాంగం:** ప్రాథమిక విధులు, స్వామ్య వాద సూత్రాలు ప్రణాళికలు
- **అమెరికా రాజ్యాంగం:** ప్రాథమిక హక్కులు, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, ఉపరాష్ట్రపతి, న్యాయ సమీక్షా అధికారం, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల తొలగింపు, రాష్ట్రపతిని తొల గించే మహాభియోగ తీర్మానం, ఉపరాష్ట్రపతి పదవి, సమాఖ్య వ్యవస్థ లక్షణాలు, కేంద్ర కార్య నిర్వాహక శాఖకు రాష్ట్రపతి అధిపతి.
- **కెనడా రాజ్యాంగం:** బలమైన కేంద్ర ప్రభుత్వం, అవశిష్ట అధికారాలు కేంద్రానికి ఇవ్వడం. విశేష అధికారం, రాష్ట్రపతి సుప్రీంకోర్టు న్యాయసలహా కోరడం, గవర్నర్ నియామకం, అర్ధ సమాఖ్య
- **స్విట్జర్లాండ్ రాజ్యాంగం:** మంత్రిమండలి సంయుక్త బాధ్యత

**ప్రవేశిక ముఖ్యాంశాలు**

- ప్రవేశికకు ఆధారం- నెహ్రూ ఆశయాల తీర్మానం (1946, డిసెంబర్ 13)
- ప్రవేశిక భారత రాజ్యాంగానికి ఉపోద్ఘాతం
- రాజ్యాంగ సారాంశాన్ని తెలియజేస్తుంది.
- ప్రవేశికలోని పదబంధ క్రమం 'సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర'
- ప్రవేశికను ఇంతవరకు ఒకసారి మాత్రమే సవరించారు. (1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా)
- చేర్చిన పదాలు 1. సామ్యవాదం, 2.లౌకికం, 3. సమగ్రత
- ప్రవేశిక రాజ్యంగ అంతర్భాగం కాదని 1960లో బెరుబరి యూనియన్ కేసులో సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది.
- 1980లో మినర్వామిల్స్ కేసు, ఎల్.ఐ.సి ఆఫ్ ఇండియా కేసులో కూడా ప్రవేశిక అంతర్భాగ విషయానికి సంబంధించినవే.
- 1994 ఎస్.ఆర్. బొమ్మై కేసులో సుప్రీంకోర్టు లౌకికతత్వం రాజ్యాంగ అంతర్భాగమని తీర్పు చెప్పింది.
- ప్రవేశికకు న్యాయ సంరక్షణ లేదు. ఇందులోని ఆదర్శాలు స్వతహాగా అమల్లోకి రావు.




**ముఖ్య వ్యాఖ్యానాలు**

- ప్రవేశిక రాజ్యాంగ ఆత్మ, హృదయం- పండిట్ టాగూర్‌దాస్ భార్గవ
- ప్రవేశిక రాజ్యాంగానికి రాజకీయ జాతకం- కె.ఎం. మున్షీ
- ప్రవేశిక రాజ్యాంగానికి గుర్తింపు కార్డు- పాల్కీవాలా
- ప్రవేశిక రాజ్యాంగానికి కీలక సూచి- ఎర్నెస్ట్ బార్కర్
- ప్రవేశిక రాజ్యాంగానికి ఒక తాళం చెవి- జె. డయ్యర్

**రాష్ట్రల ఏర్పాటు - పద్ధతి**

- ప్రకరణ 1 ప్రకారం భారతదేశాన్ని రాష్ట్రాల యూనియన్‌గా పేర్కొన్నారు. సమాఖ్య అనే పదం రాజ్యాంగంలో ప్రయోగించలేదు. కాబట్టి రాష్ట్రాలు యూనియన్ నుంచి విడిపోలేదు.
- ప్రకరణ 2 ప్రకారం పార్లమెంటు ఒక చట్టం ద్వారా విదేశీ భూభాగాలను భారత్ యూనియన్‌లోకి చేర్చుకోవచ్చు లేదా కొత్త రాష్ట్రాలను సృష్టించవచ్చు.

**గమనిక:** భారత భూభాగాలను ఇతర దేశాలకు బదిలీ చేయాలంటే రాజ్యాంగ సవరణ అవసరమని 1960లో బెరుబరి యూనియన్ కేసులో సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది.

- ప్రకరణ 3 ప్రకారం పార్లమెంటు ఒక చట్టం ద్వారా సాధారణ మెజారిటీతో కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేయొచ్చు. సరిహద్దు పేర్లు మార్చవచ్చు.
- దీనికి సంబంధించి తీర్మానాన్ని ఉభయ సభల్లో ప్రవేశపెట్టవచ్చు. ఐతే రాష్ట్రపతి ముందస్తు అనుమతి ఉండాలి. రాష్ట్రపతి తన అనుమతి ఇచ్చే ముందు రాష్ట్రాలు అభిప్రాయాన్ని కోరతాయి. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోవచ్చు లేదా తిరస్కరించవచ్చు. కాబట్టి రాష్ట్రాల ఏర్పాటుపై పార్లమెంటుదే తుది నిర్ణయం.

**వివిధ కమిటీలు- కమిషన్‌లు**

**ఎస్.కె.థార్ కమిషన్ (1948)**

- రాజ్యాంగ పరిషత్ నియమించింది
- ఇందులో సభ్యులు పన్నాలాల్, జగత్ నారాయణ్‌లాల్
- ఈ కమిషన్ భాషా ప్రయుక్త రాష్ట్రాలను తిరస్కరించింది.

**జె.బి.పి కమిటీ (1948)**

– దీన్ని భారత జాతీయ కాంగ్రెస్ నియమించింది.

- ఈ కమిటీ కూడా భాషా ప్రయుక్త రాష్ట్రాలను తిరస్కరించింది. కానీ తెలుగు వారి డిమాండ్‌ను పరిశీలించవచ్చని పేర్కొన్నది. 1952, డిసెంబర్ 19న నెహ్రూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటును ప్రకటించారు. కమిటీలో సభ్యులు జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభాయ్ పటేల్, పట్టాభి సీతారామయ్య.

**వాంఛూ కమిటీ (1953)**

- 1953లో రాజస్థాన్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి కైలాస్ నాథ్ వాంఛూ అధ్యక్షతన ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు విధి విధానాలకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేశారు.
- ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు 1953, అక్టోబర్ 1వ తేదీన రాయలసీమలోని 4 జిల్లాలు, కోస్తా ఆంధ్రలోని 7 జిల్లాలు మొత్తం 11 జిల్లాలకు కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు జరిగింది.
- ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు

**రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ**

**ఫజల్ అలీ కమిషన్- 1953**

- 1953లో ఫజల్ అలీ అధ్యక్షతన ఇద్దరు సభ్యులతో కె.ఎం. ఫణిక్కర్, హెచ్.ఎం. కుంజ్రూ ఏర్పాటు చేశారు.
- దీన్నే మొదటి SRC (State Re-organization Committee) అంటారు.
- నివేదికను 1955లో సమర్పించింది.
- రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణను సూచించారు.
- దీని మేరకు 1956లో పార్లమెంట్ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని చేసింది.
- 7వ రాజ్యాంగ సవరణ కూడా చేసింది.
- ఈ సవరణ ద్వారా 7వ భాగాన్ని రాజ్యాంగం నుంచి తొలగించారు. కాబట్టి వివిధ కేటగిరీ రాష్ట్రాలు రద్దయ్యాయి.
- దీంతో దేశంలో 14 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు ఏర్పడ్డాయి.
- రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఏర్పడినదే ఆంధ్రప్రదేశ్. హైదరాబాద్ రాష్ట్రం తెలంగాణ జిల్లాలతో కలుపుకొని 20 జిల్లాలతో 1956, నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది.
- మొదటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి

**1956 తర్వాత ఏర్పడిన రాష్ట్రాలు**

- 15వ రాష్ట్రం- గుజరాత్ - 1960 బొంబాయి నుంచి
- 16వ రాష్ట్రం- నాగాలాండ్- (1963) అస్సాం నుంచి
- 17వ రాష్ట్రం- హర్యానా (1966) పంజాబ్ నుంచి
- 18వ రాష్ట్రం- హిమాచల్‌ప్రదేశ్ (1971) కేంద్ర పాలితం నుంచి రాష్ట్ర హోదా
- 19వ రాష్ట్రం- మణిపూర్ (1972) ఈశాన్య రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం 1971 ద్వారా (అసోం నుంచి)
- 20వ రాష్ట్రం- త్రిపుర (1972)
- 21వ రాష్ట్రం- మేఘాలయ (1972)
- 22వ రాష్ట్రం - సిక్కిం (1975) 36వ రా.స. ద్వారా ఇది ప్రత్యేక రాజ్యంగా ఉండేది.
- 23వ రాష్ట్రం- మిజోరం (1987) కేంద్రపాలిత ప్రాంతాలకు రాష్ట్రపతి ప్రతిపత్తి కల్పించారు
- 24వ రాష్ట్రం- అరుణాచల్ ప్రదేశ్ (1987)
- 25వ రాష్ట్రం- గోవా (1987)
- 26వ రాష్ట్రం - ఛత్తీస్‌గఢ్ (2000, నవంబర్ 1)
- 27వ రాష్ట్రం- ఉత్తరాఖండ్ (2000, నవంబర్ 9)
- 28వ రాష్ట్రం- జార్ఖండ్ (2000, నవంబర్15)
- 29వ రాష్ట్రం- తెలంగాణ (2014, జూన్ 2)

**నోట్:** జమ్మూ కశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా మార్చిన తర్వాత తెలంగాణ 28వ రాష్ట్రంగా పరిగణించబడుతుంది.

**నోట్ :** విదేశాల నుంచి పొందిన ప్రాంతాలు రాష్ట్రాలుగా మారినవి - సిక్కిం, గోవా

- కేంద్రపాలిత ప్రాంతాల నుంచి రాష్ట్ర ప్రతిపత్తి పొందినవి- హిమాచల్ ప్రదేశ్, మిజోరం, అరుణాచల్‌ప్రదేశ్, గోవా

**పౌరసత్వం**

- భారత పౌరసత్వానికి సంబంధించి రాజ్యాంగంలో 2వ భాగంలో ప్రకరణ 5-11 వరకు ప్రస్తావన ఉంది.
- పౌరసత్వ వివరాలకు సంబంధించి పార్లమెంట్ 1955లో పౌరసత్వ చట్టాన్ని రూపొందించింది. దీన్ని 1986, 1992, 2003, 2005లో సవరించారు.
- భారతదేశంలో ఏకపౌరసత్వం అమల్లో ఉంది.
- భారత పౌరసత్వాన్ని 4 పద్ధతుల ద్వారా పొందవచ్చు.
  1. పుట్టుక 2. వారసత్వం, 3. రిజిస్ట్రేషన్ 4. భూభాగాల విలీనం
- పౌరసత్వాన్ని రద్దు చేసే అధికారం రాష్ట్రపతికి ఉంది.
- పౌరసత్వం స్వచ్ఛందం, చట్ట ప్రక్రియ ద్వారా అలాగే బలవంతంగా రద్దు చేయవచ్చు.
- కొన్ని హక్కులు విదేశీయులకు కూడా వర్తిస్తాయి. ఉదా: చట్టం ముందు అందరూ సమానులే, అక్రమ శిక్షలకు రక్షణ, జీవించే హక్కు, పీడనాన్ని నిరోధించే హక్కు
- 2005లో ఓవర్సీస్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా చట్టాన్ని చేసింది. తద్వారా ఎన్.ఆర్.ఐ, పి.ఐ.వో కు ద్వంద్వ పౌరసత్వ అవకాశాన్ని కల్పిస్తారు.

NRI (Non Resident Indian)

- భారతదేశం ఆవలివైపు ఉన్న భారతీయులు
- విదేశీ పౌరసత్వం ఉండవచ్చు, లేకపోవచ్చు

PIO (Person of Indian Origin)

- భారత సంతతికి చెందినవారు
- అంటే వారి వారసులు గతంలో విదేశాలకు వెళ్లి స్థిరపడగా విదేశాల్లో పుట్టి పెరిగినవారు.

**నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్**

- అసోంలోకి అక్రమంగా ప్రవేశించిన విదేశీయులను గుర్తించడానికి తయారు చేస్తున్న ఒక ప్రత్యేక పట్టిక.

**పౌరసత్వ సవరణ చట్టం- 2019**

- భారతదేశ పౌరసత్వాన్ని పొందడానికి సంబంధించి విధి విధానాలను రూపొందిస్తూ పార్లమెంటు 1955లో పౌరసత్వ చట్టాన్ని చేసింది. ఈ చట్టానికి దేశంలోని పరిస్థితులకు అనుగుణంగా అనేక పర్యాయాలు సవరణలు చేశారు. అసోంలో జాతీయ పౌర పట్టిక రూపొందించే క్రమంలో సుమారు 19 లక్షల మంది స్థానికతకు అవసరమైన ఆధారాలు లేవు. వీరందరూ అక్రమ వలసదారులుగా పరిగణిస్తారు. ఇలాంటి వారికి సహజీకృత పద్ధతిలో పౌరసత్వాన్ని కల్పించేందుకు 2019లో పార్లమెంటు పౌరసత్వ చట్టానికి కొన్ని సవరణలు చేసింది.

**ముఖ్యాంశాలు**

- పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ దేశాల్లో మత పీడనానికి గురై భారతదేశానికి వలసదారులుగా వచ్చిన హిందువులు, బౌద్ధులు, సిక్కులు, జైనులు, క్రైస్తవులు, పార్సీలకు సహజీకృత పౌరసత్వం ఇవ్వడానికి వెసులుబాటు కల్పించింది. 2014, డిసెంబర్ 31 నాటికి భారతదేశానికి ముస్లింలకు మినహాయింపు ఇచ్చారు. వీరు ఈ మూడు దేశాల్లో మెజారిటీ వర్గానికి చెందిన వారు కావడంతో మత పీడనకు గురయ్యే అవకాశం ఉండదని భావించి వీరిని ఈ చట్టం నుంచి మినహాయించారు.
- పౌరసత్వ సవరణ చట్టం-2019కి సంబంధించి నియమ నిబంధనలు 2024, మార్చి 11 నుంచి అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

**ఇన్నర్‌లైన్ పర్మిట్**

- ఈశాన్యంలో ఉన్న కొన్ని రాష్ట్రాల్లోకి ప్రవేశించడానికి లేదా సందర్శించడానికి అవసరమైన అధికారిక అనుమతి పత్రం. అరుణాచల్‌ప్రదేశ్, మిజోరం, నాగాలాండ్ (దిమాపూర్ నగరం తప్ప) రాష్ట్రాల్లోకి ఆ రాష్ట్రాలకు చెందని భారతీయ పౌరులు ప్రవేశించాలంటే ఆ రాష్ట్రాల అనుమతి తీసుకోవాలి.
- ఈమధ్యనే మణిపూర్ రాష్ట్రం కూడా ఇలాంటి చట్టాన్ని రూపొందించింది. ఆ చట్టానికి రాష్ట్రపతి ఆమోదం లభించింది.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

## విద్య, ఉద్యోగ సమాచారం

### సీఎస్ఐఆర్‌లో...

**సీఎస్ఐఆర్-సెంట్రల్ మెకానికల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 9
- పోస్టులు: సైంటిస్ట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 21
- వెబ్‌సైట్: www.cmeri.res.in

### పవర్ ఫౌండేషన్‌లో..

**పవర్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియాలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 7
- పోస్టులు: అనలిస్ట్, సీనియర్ అనలిస్ట్, సీనియర్ అసోసియేట్
- విభాగాలు: రీసెర్చ్, రెగ్యులేటరీ, ఎనర్జీ
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 15
- వెబ్‌సైట్: www.powerfoundation.org.in

### ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ

**ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో కింది ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ప్రకటన విడుదలైంది.**

- ప్రోగ్రామ్: ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ (ఈవినింగ్ ప్రోగ్రామ్)
- అర్హతలు: కనీసం 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు మూడేండ్లు అనుభవం ఉండాలి.
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 15
- వెబ్‌సైట్: https://dms.iitd.ac.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్,గ్రూప్-డి : జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

## మార్చి 31 తరువాయి

# ఢిల్లీలో నిర్భయ ఘటన ఎప్పుడు జరిగింది?

136. POTA చట్టానికి సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి?
ఎ. POTA అంటే Prevention of Terrorisim Act
బి. POTA చట్టాన్ని అటల్‌బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం 2002లో రూపొందించింది
సి. POTA చట్టాన్ని డా.మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం 2004లో రద్దు చేసింది
ఎ) ఎ, సి, డి సరైనవి
బి) సి, డి సరైనవి
సి) ఎ, బి, సి సరైనవి
డి) ఎ, బి, సి, డి సరైనవి

137. National Security Act NSA)కు సంబంధించి కిందివాటిలో సరైన జవాబును గుర్తించండి?
ఎ. చట్టాన్ని 1980లో ఇందిరాగాంధీ ప్రభుత్వం రూపొందించింది
బి. ఈ చట్టం ప్రకారం జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్ నిరోధక ఆజ్ఞలను జారీ చేయగలరు
సి. నిరోధక ఆజ్ఞలు 12 రోజులు అమల్లో ఉంటాయి
డి. ఈ చట్టాన్ని 1977లో మొరార్జీదేశాయ్ ప్రభుత్వం రద్దుచేసింది
ఎ) ఎ, బి, సి సరైనవి
బి) ఎ, సి, డి సరైనవి
సి) బి, సి, డి సరైనవి
డి) ఎ, బి, సి, డి సరైనవి

138. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి?
ఎ. Preventive Detention ద్వారా ఒక వ్యక్తిని గరిష్ఠంగా 3 నెలలపాటు నిర్బంధించవచ్చు
బి. Preventive Detention చట్టాలు భారత పౌరులకు, విదేశీయులకు కూడా వర్తిస్తాయి
సి. అమెరికా రాజ్యాంగం నుంచి మన రాజ్యాంగ నిర్మాతలు స్ఫూర్తి పొంది Preventive Detention కాలపరిమితిని 3 నెలల నుంచి 2 నెలలకు తగ్గించింది, అయితే అది ఇప్పటికీ అమల్లోకి రాలేదు
ఎ) ఎ, బి, సి, డి సరైనవి
బి) ఎ, బి, సి సరైనవి
సి) ఎ, బి, డి సరైనవి
డి) బి, సి, డి సరైనవి

139. రాజకీయ ప్రయోజనాల కోసం TADA చట్టాన్ని దుర్వినియోగం చేయరాదని, TADA చట్టాన్ని రద్దు చేయడం సమంజసమేనని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా పేర్కొన్నది?
ఎ) అబ్దుల్ లతీఫ్ VS యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
బి) కర్తార్ సింగ్ VS యూనియన్ ఆఫ్ ఇండిన్ కేసు
సి) జోగిందర్ సింగ్ VS యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
డి) A.D.M జబల్‌పూర్ VS శుక్లా కేసు

140. ESMA చట్టాన్ని విస్తరించండి?
ఎ) Emergency Services Maintenance Act
బి) Essential Services Maintenance Act
సి) Energy Services Maintenance Act
డి) Effort Services Movement Act

141. EAMA చట్టానికి సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి?
ఎ. 1968లో ఇందిరా గాంధీ ప్రభుత్వ కాలంలో రూపొందించింది
బి. 1978లో మొరార్జీదేశాయ్ ప్రభుత్వ కాలంలో మార్పులకు గురైనది
సి. 1988లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వకాలంలో నిర్దిష్టరూపాన్ని సంతరించుకుంది
డి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని ప్రయోగించి, అత్యవసర సర్వీసులో పని చేస్తున్న సిబ్బందిని సమ్మెకు వెళ్ళకుండా నియంత్రించగలవు
ఎ. ఎ, బి, డి సరైనవి
బి. బి, సి, డి సరైనవి
సి. ఎ, బి, సి సరైనవి
డి. ఎ, బి, సి, డి సరైనవి

142. 'పీడనాన్ని నిరోధించే హక్కుకు' సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి?
ఎ. సాంఘిక దురాచారాలైన కట్టుబానిసత్వం, వెట్టిచాకిరి నిషేధించబడినవి
బి. దేవదాసి, జోగిని, మాతంగి వంటి దురాచారాలు నిషేధించబడినవి
సి. ఆర్టికల్స్ 24, 25ల్లో వివరణ ఉన్నది
డి. ''బేగార్ వ్యవస్థ'' అంటే ఎటువంటి ప్రతిఫలం లేకుండా పనిచేయించడాన్ని నిషేధించింది
ఎ) ఎ, సి, డి సరైనవి
బి) ఎ, బి, డి సరైనవి
సి) ఎ, బి, సి, డి సరైనవి
డి) బి, సి, డి సరైనవి

143. స్త్రీలు, బాలికలచే బలవంతంగా అవమానకరమైన పనులు చేయించరాదని రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ పేర్కొంటుంది?
ఎ. ఆర్టికల్ 22 బి. ఆర్టికల్ 23
సి. ఆర్టికల్ 24 డి. ఆర్టికల్ 25

144. వివిధ చట్టాలు, అవి రూపొందించిన సంవత్సరాలకు సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి?

| | |
|---|---|
| ఎ. వెట్టి చాకిరీ నిషేధ చట్టం | 1. 1956 |
| బి. వరకట్న నిషేధ చట్టం | 2. 1948 |
| సి. స్త్రీలు, బాలికల అక్రమ వ్యాపార రవాణ నిరోధక చట్టం | 3. 1976 |
| డి. కనీస వేతనాలు అమలు చట్టం | 4. 1961 |

ఎ) ఎ-2, బి-4, సి-1, డి-3
బి) ఎ-4, బి-1, సి-2, డి-3
సి) ఎ-3, బి-4, సి-1, డి-2
డి) ఎ-3, బి-4, సి-2, డి-1

145. కింద పేర్కొన్న వాటిలో వివిధ చట్టాలు, అవి రూపొందించిన సంవత్సరాలకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి?

| | |
|---|---|
| ఎ. గృహ హింస నిరోధక చట్టం | 1. 2013 |
| బి. స్త్రీ,పురుషులకు సమానపని సమాన వేతనం చెల్లింపు చట్టం | 2. 2005 |
| సి. నిర్భయ చట్టం | 3. 1976 |

ఎ) ఎ-2, బి-3, సి-1
బి) ఎ-3, బి-2, సి-1
సి) ఎ-1, బి-2, సి-3
డి) ఎ-2, బి-1, సి-3

146. రాజ్యాంగంలోని ఆర్టికల్ 23ను సమర్థవంతంగా అమలు చేయడడానికి 'కనీస వేతనాల అమలు సవరణ చట్టాన్ని' పార్లమెంట్ ఎప్పుడు రూపొందించింది?
ఎ. 1958 బి. 1965
సి. 1971 డి.1976

147. 14 సంవత్సరాల లోపు గల బాలలను పరిశ్రమలు, గనులు, పేలుడు పదార్థాల తయారీలో పనుల కోసం నియమించరాదని రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ నిర్దేశిస్తుంది?
ఎ) ఆర్టికల్ 23 బి) ఆర్టికల్ 24
సి) ఆర్టికల్ 25 డి) ఆర్టికల్ 26

148. వివిధ చట్టాలు, అవి రూపొందించిన సంవత్సరాలకు సబంధించి సరైన జవాబును గుర్తించండి?

| | |
|---|---|
| ఎ. మర్చెంట్ షిప్పింగ్ చట్టం | 1. 1948 |
| బి. గనుల చట్టం | 2.1958 |
| సి. కర్మాగారాల చట్టం | 3.1986 |
| డి. బాలకార్మిక నిషేధ చట్టం | 4. 1952 |

ఎ) ఎ-2, బి-4, సి-1, డి-3
బి) ఎ-2, బి-4, సి-3, డి-1
సి) ఎ-1, బి-3, సి-2, డి-4
డి) ఎ-4, బి-2, సి-1, డి-3

149. వివిధ చట్టాలు, అవి రూపొందించిన సంవత్సరాలకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి?

| | |
|---|---|
| ఎ. ప్లాంటేషన్ కార్మికుల చట్టం | ఎ. 1966 |
| బి. బాలల హక్కుల రక్షణ చట్టం | బి. 2005 |
| సి. బీడీ, సిగరేట్ కార్మికుల చట్టం | సి. 1951 |

ఎ) ఎ-3, బి-1, సి-2
బి) ఎ-1, బి-2, సి-3
సి) ఎ-3, బి-2, సి-1
డి) ఎ-2, బి-1, సి-3

150. 14 సంవత్సరాల లోపు గల బాలలను పనుల కోసం నియమించుకున్న యజమానులపై కేసు నమోదు చేసి, ఒక్కొక్క యజమాని నుంచి రూ. 20.000/- చొప్పున జరిమాన పనులు చేసి, బాలకార్మిక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా కీలకమైన తీర్పునిచ్చింది?
ఎ. M.C మెహతా VS స్టేట్ ఆఫ్ తమిళనాడు
బి. జీజా ఘోష్ VS యూనియన్ ఆఫ్ ఇండియా
సి. పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ VS యూనియన్ ఆఫ్ ఇండియా
డి. దీనా VS యూనియన్ ఆఫ్ ఇండియా

151. పాఠశాలలో విద్యార్థులను శిక్షించడం 'పీడనం' కిందకు వస్తుందని 2004లో ఏ న్యాయస్థానం కీలకమైన తీర్పును వెలువరించింది?
ఎ) సుప్రీం కోర్టు
బి) అలహాబాద్ హైకోర్టు
సి) ఢిల్లీ హైకోర్టు
డి) మద్రాస్ హైకోర్టు

152. కనీస వేతనం పొందడం కార్మికుల హక్కుగా ''ఏషియన్‌గేమ్స్' కేసుగా పేరొందిన ఏ కేసు సందర్భంగా 1982లో సుప్రీంకోర్టు కీలకమైన తీర్పునిచ్చింది?
ఎ) అబ్దుల్ లతీఫ్ VS యూనియన్ ఆఫ్ ఇండియా
బి) పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ VS యూనియన్ ఆఫ్ ఇండియా
సి) విశాల్‌జిత్ VS యూనియన్ ఆఫ్ ఇండియా
డి) దీనా VS యూనియన్ ఆఫ్ ఇండియా

153. 'జాతీయ బాలల హక్కుల రక్షణ కమిషన్' కు సంబంధించి సరైన జవాబును గుర్తించండి?
ఎ. 2007లో ఏర్పాటు చేయబడింది
బి.రాజ్యాంగబద్ధ సంస్థగా ఆర్టికల్ 24(1)లో పేర్కొనబడింది
సి.ఒక చైర్మన్, ఆరుగురు సభ్యులు ఉంటారు
డి. పార్లమెంట్‌చే ఏర్పాటు చేసిన చట్టబద్ధ సంస్థ
ఎ) ఎ, బి, సి సరైనది
బి) ఎ, బి, డి సరైనది
సి) ఎ, బి, సి, డి సరైనది
డి) ఎ, సి, డి సరైనది

154. 'జాతీయ బాలల హక్కుల రక్షణ కమిషన్'కు మొదటి చైర్మన్‌గా ఎవరు వ్యవహరించారు?
ఎ. రీతూ ముఖర్జీ బి. శాంతాసిన్హా
సి. అరుంధతీ రాయ్ డి. మేధా పాట్కర్

155. POCSO ACTకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి?
ఎ) Protection of Children from Sexual Offences Act
బి) Prevention of Children from Sexual Offences Act
సి) Provogue of Children from Sexual Offences Act
డి) Punishment of Children from Sexual Offences Act



156. POCSO చట్టానికి సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి?
ఎ. ఈ చట్టాన్ని 2012లో రూపొందించారు
బి. 18 సంవత్సరాల లోపు బాలబాలికలను లైంగికంగా వేధించడం నేరం
సి. 2019లో ఈ చట్టాన్ని సవరించారు
డి. ఈ చట్టాన్ని 2020, ఆగస్టు 13న సుప్రీంకోర్టు న్యాయ సమీక్షకు గురి చేసినది
ఎ) ఎ, బి, సి సరైనది
బి) ఎ, సి, డి సరైనది
సి) ఎ, బి, డి సరైనది
డి) ఎ, బి, సి, డి సరైనవి

157. Sexual Harassment of Women at work place act కు సంబంధించి సరైన జవాబును గుర్తించండి?
ఎ. ఈ చట్టం 2013లో రూపొందించారు
బి. ఈ చట్టం ప్రకారం మహిళలను భయపెట్టడం, ప్రలోభపెట్టడం నేరం
సి. పని చేసే ప్రదేశాల్లో Local complaints committe (lCC) ఏర్పాటు చేయాలి
డి. పనిచేసే ప్రదేశాల్లో Internal complaints committe (ICC) ఏర్పాటు చేయాలి
ఎ. ఎ, సి, డి సరైనవి
బి. ఎ, బి, సి సరైనవి
సి. ఎ, బి, డి సరైనవి
డి. ఎ, బి, సి, డి సరైనవి

158. Sexual Harassment of at Women at Work Place Act కు సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి?
ఎ. వేధింపులకు గురైన బాధితులు 3 నెలల్లోపు ఫిర్యాదు చేయాలి
బి. ఫిర్యాదు అందిన 90 రోజుల్లోపు దర్యాప్తు పూర్తి చేయాలి
సి. దర్యాప్తు పూర్తి అయిన 60 రోజుల లోపు నిందితులకు శిక్ష విధించాలి
ఎ) ఎ, సి, డి సరైనవి
బి) ఎ, బి, సి సరైనవి
సి) ఎ, బి, డి సరైనవి
డి) బి, సి, డి సరైనవి

159. ఢిల్లీలో నిర్భయ ఘటన ఎప్పుడు జరిగింది?
ఎ. 2012, డిసెంబర్, 16
బి. 2013, డిసెంబర్, 16
సి. 2011, డిసెంబర్, 16
డి. 2010, డిసెంబర్, 16

160. ఢిల్లీలో జరిగిన నిర్భయ ఘటన అనంతరం మహిళలపై వేధింపుల నియంత్రణకు అవసరమైన సిఫారసుల కోసం ఏర్పడిన జె.ఎస్. వర్మ కమిషన్‌లో సభ్యులుగా ఎవరున్నారు?
ఎ) రీతూముఖర్జీ, నీలం మిశ్ర
బి) లీలాసేత్, గోపాల సుబ్రమణ్యం
సి) ఉషామెహ్రా, అరుంధతీ రాయ్
డి) మేధాపాట్కర్ , ఉషామెహ్రా

**సమాధానాలు**

| | | |
|---|---|---|
| 136.సి | 137.ఎ | 138.సి |
| 139.బి | 140.బి | 141.డి |
| 142.బి | 143.బి | 144.సి |
| 145.ఎ | 146.డి | 147.బి |
| 148.ఎ | 149.సి | 150.ఎ |
| 151.సి | 152.బి | 153.డి |
| 154.బి | 155.ఎ | 156.ఎ |
| 157.డి | 158.బి | 159.ఎ |
| 160.బి | | |

శైలేంద్ర రెడ్డి
ఫ్యాకల్టీ,
ఏకేఆర్ స్టడీ సర్కిల్, వికారాబాద్